వైరాలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



వైరా, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ అధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివారెడ్డి జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొప్రా రాజశేఖర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ట రంగారావు , వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూకానా జైపాల్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంసెట్టి సీతారాములు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు, 1వ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ గుగులోత్ లక్ష్మీబాయి, జాలరి రామకృష్ణ, రేచర్ల సత్యం, పర్వ రవి,తెలంగాణ ఎన్‌ఎస్‌యూఐ జాయింట్ సెక్రెటరీ వేములు శ్రీనాథ్, బుడిగి వెంకన్న, మోదుగు లక్ష్మయ్య,పమ్మిదాసు,జీవరత్నం,రామకృష్ణ,హనుమ,వెంకట్ ఎధురూరి శ్రీను (బుజ్జి), నాల్ల రమేష్, జాకబ్, వాసు రెడ్డి ,మహేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సాయి, వడ్డమాని నిఖిల్, పఠాన్ జాన్‌పాషా, సాయి (ఆర్సీ) రాకేష్, బబ్లు, (ప్రేమ్, మహేష్, అసిఫ్, విజయ్, నాని, చక్రి, ఉమేందర్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

అత్యవసరమైతేనే బయటకు రండి చింతకాని ఎస్ఐ జి. నరేష్

చింతకాని, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు పీడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతకాని ఎస్ఐ జి. నరేష్ సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ తీగలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున విద్యుత్ స్తంభాలకు, తెగిపోయిన తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చెట్లు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఆశ్రయం పొందవద్దని సూచించారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్ఐ నరేష్ కోరారు.

ఎస్ఐ సూచించిన జాగ్రత్తలు:

ఎస్ఐ సూచించిన జాగ్రత్తలు పాటించాలి.

అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలి.


విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి.

చెట్లు కింద, నిర్మాణమన్న ప్రదేశాల్లో, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకూడదు.

ప్రయాణించే సమయంలో వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి.

ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా, విద్యుత్ తీగలు తెగిపోయినా వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

జూపల్లి నివాసంలో ఘనంగా మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజవర్గ కేంద్రంలో ముస్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు నివాసంలో నిర్వహించిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఆయన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. మంత్రి ఆయురారోగ్యాలతో ఉండి, ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, స్టేట్ యూత్ కమిటీ అధ్యక్షుడు జూపల్లి కోడంద వెంకట రామారావు, జిల్లా నాయకుడు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, కాసాని పద్మశేఖర్, సంధ్యా రమేష్, కాసూరి మోహన్‌రావు, ఆడపల్లి రవి, వెలువుల సత్యనారాయణ, కర్రాటక శ్రీను, సర్పంచ్ కుంజా శ్రీను, గుజ్జా సంకూర్‌రావు, ముస్సిపల్ కౌన్సిలర్లు మిందా పాలిబాబు, నార్లపాటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీఓ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం..?

జీతాలు వస్తే చాలు.. విధుల నిర్వహణ పట్టదా..?
హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్ నిర్వహణలో అంగన్వాడీ టీచర్ల వైఫల్యం..?
అంగన్వాడీ సరుకులు ఇళ్లకు చేరుతున్నాయన్న ఆరోపణల్లో నిజమెంత..?
అవకతవకలు దృష్టికి వచ్చినా పట్టించుకోని సీడీపీఓ..?
జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేక విచారణకు ఆదేశించాలని ప్రజల డిమాండ్!





చంద్రుగొండ, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాజరు వివరాలు, సరుకుల నిల్వలు, మంపిణీ లెక్కలు సమాచ చేయడంలో లోపాలు ఉంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కనీస రికార్డుల నిర్వహణను కూడా పర్యవేక్షించకపోతే సీడీపీఓ బాధ్యత ఏమిటని జీతాలు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ విధి నిర్వహణ లో లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కొన్ని కేంద్రాల్లో పిల్లల హాజరు తక్కువగా ఉన్నట్లుటికీ సరుకుల సరఫరా, మినియోగం, మిగులు నిల్వల వివరాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమాచదువుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం, పప్పులు, గుడ్లు, ఇతర పౌష్టికాహార పదార్థాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందుతున్నాయా? మిగిలిన సరుకులు ఎక్కడికి వెళ్తున్నాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న ఆహార పదార్థాల తయారీ తేదీలు, గడువు తేదీల ముద్రణ, నాణ్యతపై కూడా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్యాకెట్లపై ఉన్న వివరాలు సరైనవేనా? గడువు ముగిసిన పదార్థాలు కేంద్రాల్లో ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి.

సీడీపీఓ పర్యవేక్షణ ఎక్కడ..?

అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సీడీపీఓ అకస్మిక తనిఖీలు ఎన్ని నిర్వహించారు? రిజిస్టర్లను ఎన్నిసార్లు పరిశీలించారు? లోపాలు గుర్తించిన కేంద్రాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారంతో ముడిపడిన ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించాలని ప్రజలు కోరుకుంటున్నారు. సీడీపీఓ కార్యాలయ నివేదికలకే పరిమితం కాకుండా జిల్లా స్థాయి ప్రత్యేక అధికారుల బృందంతో మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.గత ఆరు నెలల హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు, సరుకుల సరఫరా చలాన్లు, మంపిణీ వివరాలు, లబ్ధిదారుల సంఖ్యను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నారు. అవసరమైతే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సరుకులు అందుతున్నాయో లేదో నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దీనిపై అధికారులు స్పందిస్తారా లేదా అనేది వేచిచూడాలి.

కరువు మండలాల ప్రకటనలో చింతకానికి అన్యాయం!

చింతకాని, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : ఖమ్మం జిల్లాలో కరువు పరిస్థితులు ైరైరాగాన్ని తీవ్ర అంటోనకు గురిచేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో చింతకాని మండలానికి చోటు కల్పించకపోవడంపై టీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ మండల కమిటీ అధ్వర్యంలో జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ.. చింతకాని మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో 17 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు సమాచారం ఉందని, మధిర నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు కరువు హోదా కల్పించినప్పటికీ చింతకాని మండలాన్ని విస్మరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలంలోని రైతులు కూడా వర్షాభావ పరిస్థితులు, పంటల సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
రం. 5-2-183/184, మెసర్స్ ప్లేస్, మూసరం అంబర్‌పేట, జి.వి.రోడ్, సికింద్రాబాద్ - 500 003

అనుబంధం-4 (రూల్ 8(6)) ఆస్తిదినోజా ప్రకటన

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్ మంత్రి స్క్వేర్ బిల్డింగ్, సీ నెం.26/1, సంపంగి రామన్న అగ్రహార విలేజ్, మహదేవపుర పోస్ట్, బెంగళూరు - 560048, భారత్ లో ప్రధాన కార్యాలయం మరియు ముంబై లోని రిజిస్టర్డ్ ఆఫీస్ యాక్సిస్ టవర్, పాయింట్ నెం. 4, సిటీ ఆఫ్ గ్లోబల్ బిజినెస్, ఓల్డ్ నం. 98, న్యూ నం. 150, పి.బి. రోడ్, ఎదురుగా ఇన్ఫోసిస్ క్యాంపస్, ముంబై - పుణే రోడ్, బనశంకరి 2వ స్టేజ్, బెంగళూరు - 560070 (ఇకపై "యాక్సిస్ బ్యాంక్" లేదా "బ్యాంక్" గా పేర్కొనబడింది) యొక్క ఖమ్మం బ్రాంచ్ లో ఏర్పాటైన ఒక ఎస్టాబ్లిష్‌మెంట్ అయిన SARFAESI యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై రూల్స్ గా పేర్కొనబడింది) యొక్క రూల్ 3(1) ప్రకారం సంయుక్తంగా మరియు అనేకంగా ఏర్పాటైన అథరైజ్డ్ ఆఫీసర్ SARFAESI యాక్ట్ మరియు రూల్స్ యొక్క రూల్ 3(2) ప్రకారం అథరైజ్డ్ ఆఫీసర్ గా నియమించబడిన

రుణగ్రహీత(ల)/హామీదారు(ల)/తనఖాపెట్టినవారు(ల) పేరు మరియు చిరునామా	రుణము మొ., అలో	డిమాండ్ నోటీసు తేదీ మరియు స్వాధీనం తేదీ
1) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 2) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 3) శ్రీమతి వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038.	06-07-2026 నాటికి బకాయి మొత్తం రూ.10,94,53,000/- (రూపాయలు పది కోట్ల తొంభై నాలుగు లక్షల యాభై మూడు వేలు మాత్రమే) మరియు వర్తించే వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.	06-07-2026 06-07-2026
1) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 2) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 3) శ్రీమతి వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038.	06-07-2026 నాటికి బకాయి మొత్తం రూ.33,68,449/- (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది మాత్రమే) మరియు వర్తించే వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.	06-07-2026 07-07-2026

తేదీ: 28-10-2026 — అధికృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

యూకో బ్యాంక్
(Honours your trust)
కన్వేయెన్స్ స్టాండ్, 10-1-90/1, సాలర్‌జంగ్ ప్లేస్, కన్వేయెన్స్ స్టాండ్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ 500002. ఫోన్ నం. 040-23006856, 24090780

ఆ- వేలం అమ్మివేయు ప్రకటన

ఇందుమూలంగా ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ ఒక కంపెనీల చట్టం, 1956 ప్రకారం ఏర్పాటైన మరియు ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ ఒక కంపెనీల చట్టం, 1956 ప్రకారం ఏర్పాటైన మరియు ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఖమ్మం బ్రాంచ్ లో ఏర్పాటైన ఒక అథరైజ్డ్ ఆఫీసర్ SARFAESI చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై రూల్స్ గా పేర్కొనబడింది) యొక్క రూల్ 8(6) ప్రకారం అథరైజ్డ్ ఆఫీసర్ SARFAESI చట్టం, 2002 మరియు రూల్స్ 2002 యొక్క రూల్ 3(1) ప్రకారం అథరైజ్డ్ ఆఫీసర్ గా నియమించబడిన

రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాపెట్టినవారు పేర్లు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేదీ మరియు స్వాధీనం తేదీ
1) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 2) శ్రీ వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038. 3) శ్రీమతి వేముకొల్లగూడెం సురేష్ బాబు కొలంచ (తనఖాపెట్టినవారు), ఫ్లాట్ నం.ఎ-102, 1వ అంతస్తు, ఎ బ్లాక్, సాయి ఎన్‌క్లేవ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038.	06-07-2026 నాటికి బకాయి మొత్తం రూ.33,68,449/- (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై ఎనిమిది వేల నాలుగు వందల నలభై తొమ్మిది మాత్రమే) మరియు వర్తించే వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.	06-07-2026 07-07-2026

తేదీ: 28-10-2026 — అధికృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

భరత్‌నగర్‌లో రోడ్డు పనులకు 10 రోజుల గడువు



కూకట్‌పల్లి, అక్టోబర్ 28: జాతీయ వార్త ప్రపంచం ప్రతినిధి

ఫతేనగర్ డివిజన్ (ఓల్డ్) పరిధిలోని భరత్‌నగర్ కాలనీలో నెల రోజులుగా పెండింగ్‌లో ఉన్న వాటర్ లైన్ సమస్య, అసంపూర్తి రోడ్డు పనులపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 7 నుంచి 10 రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్లు పందాల సతీష్ గౌడ్, తూము శ్రవణ్ కుమార్‌లతో కలిసి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జలమండలి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. వాటర్ లైన్ పనులు, రోడ్డు మరమ్మతులు పూర్తికాకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడంతో పాటు, రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణారెడ్డి, వెంకట్ కుమార్, పవన్ రెడ్డి, శాంభవి రెడ్డి, వీణ, ఉమావతి గౌడ్, శారద, జ్యోతి గౌడ్, హరిత తదితరులు పాల్గొన్నారు.

రక్షణ శాఖ పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సేవలు

అల్వాల్, జాతీయ వార్తా ప్రపంచం, అక్టోబర్ 28 : రక్షణ శాఖ పెన్షనర్లు, పౌర పెన్షనర్ల కోసం సంవత్సరానికి 2026లో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ 5.0 ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (సీడీఏ) కార్యాలయం వెల్లడించింది. పని దినాల్లో సికింద్రాబాద్‌లోని సీడీఏ కార్యాలయం (నెం.1, స్టాఫ్ రోడ్), మల్‌ఫోర్ట్ సర్వే సర్కిల్స్ సెంటర్, హైదరాబాద్‌లోని మనస్ ట్యాంక్ సర్వే కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది. వివరాలకు 040-2784 3385, ఎక్స్‌టెన్షన్ 406 నంబరును సంప్రదించాలని సూచించింది.

IDBI BANK
CIN:65190MH2004GOI148838

నెం. రోడ్ నం: 5-9-89/1 & 2, 3వ అంతస్తు, చాపెల్ రోడ్, హైదరాబాద్- 500001, తెలంగాణ, www.idbi.bank.in

అనుబంధం IA- వేలం అమ్మివేయు ప్రకటన

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1)లోని నిబంధనలతో చదవబడు SARFAESI చట్టపు, 2002 క్రింద)

ఫ్లాట్‌ల్ బకాయులను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన స్థిరాస్తి (ల) తనఖా ఖాతాదారు (ల) / హామీదారు (ల) / తనఖాపెట్టినవారు (ల) / చట్టపరమైన వారసులు (ల) / చట్టపరమైన ప్రతినిధులు (ల) ఇందుమూలంగా మీకు తెలియచేయడమైనది.

రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) పేరు(లు):	బకాయి మొత్తం:
1. శ్రీమతి అనూరా పుప్పల, 2. శ్రీ రామనవీ వాలు, 3. శ్రీ ఎవీ.ఆర్. సత్యనారాయణ రాపు, 4. శ్రీ ప్రభాస్ పొపారాపు, 5. శ్రీ రామారావు సిద్దుల, 6. శ్రీ సురేష్ సుద్దుల, 7. శ్రీ కె. రాజేందర్, 8. శ్రీ పద్మన్, 9. శ్రీమతి శోభారాణి, మరియు 10. శ్రీ కుప్పాసామి.	డిసెంబర్ 16, 2013 నాటి డిమాండ్ నోటీసులో తెలిపిన ప్రకారం బకాయి మొత్తం రూ.13,16,04,443/- మరియు దానిపై చక్రవర్తి వడ్డీ మరియు అంగీకరించిన రేటు ప్రకారం తదుపరి వడ్డీ.

ఆస్తి యొక్క వివరణ:	ఆ- వేలం తేదీ:
13-11-2026	29-10-2026 నుండి 12-11-2026 వరకు
16-11-2026న ఉ.11.00 గం.ల నుండి.	
వేలం వేయబడే ఆస్తి వివరాలు:	రిజర్వు ధర	బయానా
ఏ1 ఎత్ ఫ్లోర్‌లో గారువు ఉన్న ఇంటి తొలగింపు, గుంగర్తి తండ్ర, సంగారెడ్డి మండలం, సంగారెడ్డి గ్రామం & గ్రామ పంచాయతీ పరిధిలో 139 డ.గం చిట్టేస్తుం గం పైలో ఏరియాలో "కాలేయిడల్ కాంట్" (పాయ రేటు పోర్టల్ లో) చదివిలోలు ఎస్ నెం.ల 99వ్ల, 989, 991, 992వ్ల, 993, 994, 995, 996, 1003/ఓ, 1004 & 1005 లలో ఉన్న ఫ్లాట్ నెం.206వ్ల. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.206వ్ల, పడమర: ఫ్లాట్ నం.205, ఉత్తరం: ఫ్లాట్ నం.219, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు.	రూ.6,83,000	రూ.68,300
ఫ్లాట్ నెం.207, పడమర: ఫ్లాట్ నం.206వ్ల, ఉత్తరం: ఫ్లాట్ నం.219, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు.	రూ.6,88,000	రూ.68,800

పైన తెలిపిన ఆస్తుల కొరకు గుగుల్ కోఆర్డినేట్స్ 17.085220° N, 78.263939° E.

నిబంధన నిబంధనలు మరియు షరతులు:

1. EC రాజాల & ఇతరుల: ఆస్తిగల వివరపు లేదా ఆమోదం మరియు కొన్ని మార్పులు (ఫోర్ - తప్పనిసరి, మరియు అలాట్‌మెంట్‌లెటర్ ఎమ్‌ఐసిలో మంది ఏదైనా నిబంధనలు అమ్మి ఫోర్‌గోయినదాని దుంపి) అథీకృత అధికారి (ఎఓ) రాజాల చేయవలసిన. ఆదాయాని NEFT/RTGS ద్వారా "IRI-RECEIPT PENDING FOR APPROPRIATION ACCOUNT" A/c No. 0023491501 0026, IFSC: IBKL0000002, బదిలీ చలాన్ ఐడిబిఐ, బదిలీతో ఫ్రాంచ్, హైదరాబాద్ నగరి చెల్లించవలసిన. ఆదాయాన్ని సాధారణ చెక్కు ఆందరు మరియు పోస్టాఫీసులోని ఆర్డి చేయరాదుఅని. ఎ. వారు మొదటి ఫ్లాట్ వడ్డీ ప్రతి ఆదాయాన్ని 3 నెలల వరకు తరువాత